## విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.21-05-2026న గురువారం ఉదయం గం.11-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము

***

1/6- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన రాజీవ్ నగర్ నందలి మునిసిపల్ పార్కులో 360 చ.అడుగుల విస్తీర్ణముతో గల తాత్కాలిక షెడ్ ను ఒక సంవత్సరము కాలమునకు ఆఫర్ చేసిన గుడ్ విల్ రూ.1,66,000/-లు, గుడ్ విల్ పై అమలులో ఉన్న GST @ 18% రూ.29,880/-లతో కలిపి రూ.1,95,880-/లు మరియు నెలవారీ అద్దె రూ.5,667/-లు మరియు GST @ 18%తో కలిపి చెల్లించు పద్ధతిపై శ్రీ దావు నాగ ఆంజనేయులు గారికి లీజుకు యిచ్చుటకుగాను ఆమోదించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2023-24/210, dt.10-01-2024ను చదవడమైనది.

శ్రీ దావు నాగ ఆంజనేయులు, లీజుదారుడు నెలవారీ అద్దె రూ.5,667/-లు + GST @ 18% తో కలిపి ఏప్రిల్ 2025-వరకు ఎటువంటి బకాయిలు లేకుండా చెల్లించియున్నారు .

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన రాజీవ్ నగర్ నందలి మునిసిపల్ పార్కులో 360 చ.అడుగుల విస్తీర్ణముతో గల తాత్కాలిక షెడ్ కు, నెలవారీ అద్దె రూ.7,556/-లు చెల్లించు పద్ధతిపై శ్రీ దావు నాగ ఆంజనేయులు, లీజుదారుడికి మరియొక మూడు సంవత్సర కాలమునకు అనగా ది.03-02-2025 నుండి 02-02-2028 వరకు లీజు పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ముందుంచగా, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2025-26/220, ది.29-11-2025 నందు తిరస్కరించడమైనది.

అందుపై, స్థాయీ సంఘము వారి తీర్మానము ప్రకారము, విజయవాడ నగరపాలక సంస్థ ఎస్టేట్ విభాగము వారు రాజీవ్ నగర్ నందలి మునిసిపల్ పార్కులో గల తాత్కాలిక షెడ్ ను స్వాధీనపరచుకొనడమైనది.

ది.07-05-2026న Hon'ble MP, NTR డిస్ట్రిక్ట్ మరియు విజయవాడ నందలి మూడు నియోజకవర్గ ప్రతినిధులైన Hon'ble EAST MLA, West MLA, Central MLA వారలతో జరిగిన కో-ఆర్డినేషన్ మీటింగ్ నందు సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గ Hon'ble MLA వారు ప్రతిపాదించిన పలు అంశాలలో భాగముగా, విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన రాజీవ్ నగర్ నందలి మునిసిపల్ పార్కులో 360 చ.అడుగుల విస్తీర్ణముతో గల తాత్కాలిక షెడ్ ఖాళీగా ఉన్నదని, సదరు షెడ్ ను యన్.టి.ఆర్. సుజల స్రవంతి పథకము కొరకు వినియోగించుకొనుటకు కేటాయించవలసినదిగా కోరియున్నారు. ప్రస్తుతం, సదరు షెడ్ ఖాళీగా వున్నది.

కావున, విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గ Hon'ble MLA వారి ప్రతిపాదన ప్రకారం, సదరు షెడ్ ను యన్.టి.ఆర్. సుజల స్రవంతి పథకము కొరకు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N4-120602/2023 – E.No.47906)

సెక్రటరీ, 21/5/26
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, NTR జిల్లా వారికి.

నకలు: అందరు అధికారులకు,
" : కమీషనరు గారి టేబుల్ నకు,
" : నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి కె. వసంతలక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా వారికి.

**<u>ఆర్ సి. ఎమ్2-103325/2021, తేది: 21-05-2026</u>**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.21-05-2026 ఉదయం గం.11-00 లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ. 21/5/26

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంట్ లకు.

,, : కమీషనరు గారి టేబుల్ నకు.

**<u>ది.21-05-2026న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానము</u>**

| | |
|---|---|
| 1 / 6 | ఆమోదించడమైనది. |

సం./- డా. జి. లక్ష్మీశ,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

//నకలు//

సెక్రటరీ, 21/5/26
విజయవాడ నగరపాలక సంస్థ.